

# హా...చ్

— కొండేపూడి నిర్మల

మొదలెట్టబోయే 'ప్రతి మంచి పనికీ ముందు ఎవరో ఒకరు తుమ్ముతూనే వున్నా'రని ఓ కవిగారు వాపోయార్ట.

జల కాలుష్యం, వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం, మాట కాలుష్యం — స్వచ్ఛమైన దేదీలేదు, ఈ అచ్చులో అక్షరాలు తప్ప. మరి తుమ్ములు కాక నవ్వులొస్తాయా!? తుమ్మటం' మా హాబీ. ఏడవడం మా జన్మ హక్కు. నిట్టూర్చడం మా సంప్రదాయం. కర్ణుడు కవచ కుండలాలతో పుట్టినంత ఖచ్చితంగానూ మేం అపశృతులతో పుట్టాం. అప్పుడప్పుడు మా కోసం పండగలొస్తాయి. వేడుకచేసుకుందామనీ, కొత్తచొక్కాలు కుట్టించుకుందామనీ — ఇలా అనుకుంటామో లేదో అలా వరదలొస్తాయి. విమానాలకు రెక్కలు తెగుతాయి. రైళ్ళు పట్టాలు తప్పుతాయి. లాంచీలు నదిలో మునుగుతాయి. దేవుడున్నాడని చెప్పేందుకు ఇంతకంటే తార్కాణం ఇంకోటి లేదు. ఎందుకంటే జన్మ సిద్ధంగా





సంక్రమించిన కన్నీళ్ళు, నిట్టూర్పులు మొదలైన వాటినన్నీ మర్చిపోయి గుర్తుపట్టలేకుండా మేం మారిపోయే ప్రమాదం లేకుండా భగవంతుడు అనేక రూపాల్లో సాక్షాత్కరిస్తూ వుంటాడు.

మా అందరికీ కలిపి కొన్ని, విడివిడిగా కొన్ని బలహీనతలున్నాయి. నాకున్న బలహీనతలు ఒక్కొటిగా మనవి చేస్తాను. అందరితోపాటు నాకూ ఇంద్రధనుస్సంటే ఇష్టం. అంతకంటే ప్రత్యేకంగా అబద్ధాలు, అతిశయోక్తులు ఇష్టం.

ఏదేనా ఒక పుస్తకం ముఖానికి దగ్గరగా పెట్టుకుని బొటనవేలితో గిర్రున పేజీల కొసల్ని మీటితే వచ్చే గాలి గొప్ప థ్రిల్లింగ్‌గా వుంటుంది. పేరు తెలీని పువ్వులేవో పలకరించినట్టుగా వుంటుంది. అంత మాత్రాన నేనేదో గొప్ప రీడర్నని అనుకుంటే అది మీ తప్పే!

ఈ క్షణాన నా చేతిలో వున్న పుస్తకం పేరు వినాయక వ్రతకల్పం. "పట్టణంలోని పురజనులందరు అభ్యంగన మాచరించి నూతన వస్త్రములు ధరించి తమతమ విభవముల కొలదీ విఘ్నేశ్వరుని పూజించి సుఖ శాంతులు పొందుదురు గాక" అని వుంటుంది. బుద్ధి తెలిసినప్పటి మంచీ ఈ వాక్యాలు ఇలా చదువుతూనే వున్నాను. సంగతి మొత్తానికి సాక్షీభూతమైనట్టు రేడియోలు, పత్రికలు వైభవోపేతమైన వార్తలే ఎప్పుడూ చెబుతాయి, ఆగిపోయిన పెళ్ళికి ఆలస్యంగా వచ్చిన శుభాకాంక్షల్లాగా ఒక్క రూపాయి లాట్రీ టిక్కెట్టుతో లక్ష రూపాయిల కోసం ఎదురుచూస్తున్న వాడ్ని. కళ్ళనిండా చెదరని కలలు వున్నవాడ్ని. కన్నీటి శిలలు వున్నవాడ్ని. వంకర పోయిన నుదుటి గీతలతో సరళరేఖ మీద ప్రయాణించా లనుకునేవాడ్ని —వ్రతాల్లో తప్ప నవ్వొదార్చే తారక మంత్రం ఇంకెక్కడా నాక్కనిపించనే లేదు.

"శుభతిథౌ, శుభముహూర్తే, కలియుగే, ప్రథమపాదే, కృష్ణా గోదావరీ మధ్యప్రదేశే ..."


"గతి లేని వాడ్ని గుడ్డివాడ్ని బాబయ్యా..." ఛఛ ఏమిటీ అపశృతి! పొయ్యిలోంచి పైకి లాగిన కర్ర

మొద్దులా, రోలరు కింద కంకర చితికిన గొంతుతో, వొళ్ళు జలదరింపచేసేలా చెంబుమీద దరువు వేసు కుంటూ బిచ్చగత్తె... అబ్బ ముందా తలుపు వేసె య్యండి.

పూట గడవడం దానికి చింత. నెలగడవడం నాకో పజిల్. కొట్లో చింతపండంతా అమ్మేసి లాభాలు గడిం చడం షావుకారుకొక సర్కస్.

స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్సు. ఈ అద్దంలో ఎవరి మొహమేనా మచ్చలేకుండా కనబడు తుంది.

వ్రతాల తర్వాత మా బామ్మ కబుర్లు నన్నెత్తుకుని చిచ్చికొడతాయి. తాతలు నేతులు తాగిన్నాడు నాకు హరాయించుకునే వయసు లేదు. ఇప్పుడు వయసుంది నెయ్యిలేదు. వందకి తొంభైమందికి తిండిలేకపోయినా కొలెస్ట్రాల్ శాతం గణనీయంగా పెరుగుతోంది. ఇదీ దేవుడిచ్చిన సౌకర్యమే. పదేళ్ళాగి చూడు. ఈ నెయ్యి



అనబడే ప్రాచీన పదార్థం స్వర్ణయుగాల వారసత్వంగా మ్యూజియంలో కనబడకపోతే అప్పుడడుగు!

పెసరపప్పు ధర అంచనాలు దాటింది. వడపప్పు సంగతి అట్టే అడక్కు. పంచామృతాలన్నావు, బేషుగ్గా వుంది — పావు వంతు పాలు, ముప్పావు నీళ్ళు! నెయ్యి పట్టు మరి! సాంద్రత సరే — ఎర్రదనం ఎందుకొచ్చిందనా నీ సందేహం? ఇంచక్కటి జోకు. ఇదిగో ఈ బిందెలో వున్నవి వసంతాలనుకున్నావా ఏమిటి?

సాక్షాత్తూ కొళాయి నీళ్ళు.


ఆకాశం బందుండి శంభుని శిరంబు, అందుండి సుశ్లోకం బైన హిమాద్రి, అందుండి భువి, భూలోకంబునుండి యుస్తోకాంబోధి, పయోధిమండి పవనాంధో లోకమున్ చేరె గంగాకూలంకష,., పెక్కు భంగుల్ వివేక భ్రష్ట సంపాతముల్

నా మాట నమ్ము- ఆరు నూరయినా సరే ఈ ఏడాదైనా ఫిల్టరు కొనాలని పదేళ్ళుగా అనుకుంటున్నాను. ఆరు నూరవుతూనే వుంది, ఫిల్టరు అంగట్లోనే వుంది. గొప్ప గొప్ప ఆలోచనలే దారి పొడుగూతా మైలు రాళ్ళయి పడి వున్నాయి — నేనెంత?

ఇటు చూడు. మడి తువ్వాళ్ళు కట్టుకుని తలచిక్కులతో నీముందు ఎంత భక్తిగా కూచున్నారో చూశావా? వీళ్ళెవరు, నా భావి భారత పౌరులు. కాసిన్ని కథాక్షింతలు చల్లుకుని పుస్తకాలకు శ్రీకారం చుట్టుకుందామంటే క్లాసు పుస్తకాలింకా మార్కెట్లోకి రాలేదు. క్రీడలు, సమ్మెలు, ఘెరావ్‌లు, ఎన్నికలూ అన్నీ పోగా మిగిలిందే చదువు. కాకి పిల్ల కాకికెందుకు ముద్దొస్తుందో కానీ, నా పిల్లలు నాకు ముద్దు రావటం లేదు. మనిషి పొడుగూతా పోషకాహార లోపం ప్రత్యేకంగాకనిపిస్తోంది.

"నేరేడు మారేడు వెలగ మామిడి పండు తేనెతో మాగిన తియ్య పనసపండు"

ఓహ్ అక్షరాలు చూస్తుంటే నాకే నోరూరుతోంది.




పసి వెధవలు– నీ మందిరానికి అలంకారంగా కట్టిన మొక్కజొన్న పొత్తులకేసి ఆబగా చూస్తే మాత్రం తప్పేముంది చెప్పు!

"దంచవే మేనత్త కూతురా వడ్లు దంచవే నాగుండె అదరా" - మన్నించాలి. కట్టెయ్యడానికి అది మా యింటి రేడియో కాదు. ఊరేగింపు తాలుకు మైకు.



పాట తాలుకు మైకంతో పీట మీద తాళం వేస్తున్న ఆ జిర్ర జుట్టు బూచాడు నా పెద్ద కొడుకు. ఇంటర్మీడియట్ వాయిదా పద్ధతిలో వుద్ధరిస్తున్నాడు.

ఆసిలేటింగ్ ఫాన్లా అటూ ఇటూ దిక్కులు చూస్తూ మధ్య మధ్య మార్పు కోసం గోళ్ళు కొరుక్కుంటున్న కళ్ళజోడు కామాక్షి నా చిన్నకూతురు.

కిరోసిన్ కొరత కారణంగా మండని బొగ్గుల మీది కోపాన్ని విసినికర్రమీద చూపిస్తూ సస్పెన్సు క్రైమ్ థ్రిల్లర్‌ని అభినయిస్తున్న ఆ తడి పొడి పువ్వుల చీర నా

## మా వినాయకుని మహిమ

మా వినాయక స్వామి
మహిమ విన్నార!?
మా బొజ్జ గణనాధు
మంచి కన్నార!?

తమరు తొలి పూజిస్తె
పని కడ్డురారు!
శపియించు నెదిరించు
జాబిల్లినైన!

పందికొక్కును యెక్కి
పయనించుతారు!
బడుగు నెక్కరు; వారి
పద్ధతే వేరు!

భక్త కోటిని మెచ్చు
యుక్తి గలవారు!
పిల్ల పూజలకెంతొ
విలువనిస్తారు!



ఫోటో: నాయకుల ఆంజనేయులు రెడ్డి, దుద్దేడ

కడుపు నిండాయెన్ని
కుడుముల్లు తిన్నా
అరిగించుకొను శక్తి
వారికే గలదు!

పసుపు ముద్దకె వారి
ప్రాణమిస్తారు!
బెల్లముంటే కోరి
ప్రియ మందుతారు!

చదువులన్నీ వారి
సన్నిధినె గలవు!
పదవులన్నీ వారి
పంచనే గలవు!

వ్యాసమౌనికి అంతె
వ్రాసుతే వారు!
భారత గ్రంథము
వ్రాసియున్నారు!

గరికపోచల్కైన
కాంచనపు విలువ!
పత్రాలకే పట్టు
వస్త్రాల విలువ!

అందాల పూవులకు
చందనపు విలువ!
పప్పు బియ్యాలకే
పాయసపు విలువ!

ఇళ్ళు మళ్ళూ తిళ్ళు
ఏమేమి వలసినా
శ్రీవారి పూజలో
చేరి కొలవండి!

పాయల సత్యనారాయణ

అర్ధాంగి.

అర్ధాంగి అంటే పొట్టి చేతుల చొక్కా అనే అర్థం కూడా వుంది. ఈవిడమటుకూ నా వ్యక్తిత్వాన్ని తలవరకూ కుట్టేసి గట్టిగా గుండీలు పెట్టేసిన చొక్కా! కాబట్టి సంపూర్ణాంగి అనడమే ఎక్కువ న్యాయం. ఇది పరిమితమైన నా సంసారం. స్వర్గ సన్నిధానం., కొడుకుని డాక్టర్ చెయ్యాలనీ, కూతుర్ని ఇంజనీరో మరింకేదో చేసెయ్యాలనీ, నేనూ మా ఆవిడా సొంత కార్లో ఈ వీధంట తిరగాలనీ...చాలీ చాలని చింకి బొంతలాంటి జీవితంలోనూ సీక్రెట్ కోరికలు కొన్నున్నాయి. అవి కితకితలు పెట్టకుండానే నన్ను నవ్విస్తాయి. బాకీలు, వడ్డీలు, కటింగులూ అన్నీ పోగా మిగిలిందే జీతం. అది ఎండ సోకిన ఐస్‌క్రీం లాంటిది. అయినా వేడుక చెయ్యక తప్పదాయె. ఇవాళ పర్వదినం. విఘ్నరాజు పూజకంటే ఎక్కువైన విషయం యింకేముంది?

"ఓ సిద్ధి వినాయక, బల్ బుద్ధినిచ్చి కాపాడుమయా..."

బంకమన్నుతో పోతపోసి రంగు రంగుల తగరాలు అతికించిన మూర్తి, రూపాయిస్తేనే ఆహ్వానం అందుకుంటా నన్నాడు. మార్కెట్లో అన్ని వస్తువులకీ ధర వుంది. పల్లీ పప్పు నుండి పరంధాముడి దాకా! ప్రాణానికుందా విలువ? ఈ ఇసుకలోనేనా నిన్నటి వరకూ నాతో మాట్లాడిన మనసులు రేపటి గురించిన ఆశలు అన్నీ తుటిలో ముంచివేసిన వరదలో, మేట వేసిన బురదలో ఏరీ - ఎక్కడ? ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూహములు

నీ ప్రతిమలో వారి ఆత్మలు వెతుక్కుని జోహార్లు చెయ్యనా? కర్మ సిద్ధాంతాన్ని గుండెకు చుట్టుకుని కళ్ళు మూసుకోనా?

ఎక్కడున్నానిప్పుడు నేను, యిదిగో యిక్కడ నీ ముందు తలవార్చి.

వ్యర్థ సంకల్పాలతో రుద్ధ స్వరాలతో బరువెక్కిన ఈ గాలి అడుగైనా కదల్లేని అంగుళమైనా మార్పులేని ఈ భరతావనిలో ఇక్కడేసిన గొంగళి యిదిగో బీడీ ముక్కతో సహా అన్నీ యివిగో నైవేద్యం సమర్పయామి!

నమస్తే నమస్తే నమస్తే నమః.